## ధాన్యం డబ్బులు సకాలంలో చెల్లించాలి: కలెక్టర్

కలెక్టరేట్, అక్టోబర్ 30 : రైతులకు ధాన్యం డబ్బుల చెల్లింపులో ఎటువంటి జాప్యం లేకుండా చూడాలని అధికారులను కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం సివిల్ సప్లై అధికారులు, వరి ధాన్యం కొనుగోలు ఏజెన్సీల అధికారులు, రైస్ మిల్లర్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారెంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. నాణ్యమైన ధాన్యానికి కూడా కోతలు విధించాలని ప్రయత్నిస్తే మిల్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. మిల్లర్ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు వారికి భరోసా ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, సివిల్ సప్లై డీఎం రజినీకాంత్, డీఎస్‌వో నర్సింగ రావు, డీసీవో రామానుజాచార్యులు, అధికారులు, బాయిల్డ్ రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగారావు, ఉపాధ్యక్షుడు అశోక్ రావు, రా రైస్ మిల్లుల సంఘం జిల్లా అధ్యక్షుడు సురేశ్, ఉపాధ్యక్షుడు సంతోష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### స్వర్ణపతక విజేత దీపక్‌ను అభినందించిన కలెక్టర్

కొత్తపల్లి, అక్టోబర్ 30 : జాతీయస్థాయి సబ్ జూనియర్ యోగాసన చాంపియన్‌షిప్‌లో మొదటిసారిగా స్వర్ణ పతకం సాధించిన జిల్లాకు చెందిన పురాణం దీపక్‌ను కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. తెలంగాణ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో దీపక్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌ను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్.. దీపక్ ప్రతిభను ప్రశంసిస్తూ అతడి విద్యాభ్యాసానికి సంబంధించి పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తెలంగాణ యోగ అసోసియేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్, ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి వి. శ్రీనివాస్‌గౌడ్, జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కన్న కృష్ణ, యోగా శిక్షకులు కిష్టయ్య, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

### పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు ఘనంగా వీడ్కోలు

కోర్టుచౌరస్తా, అక్టోబర్ 30: జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంబక్షి పదవీ విరమణ సందర్భంగా జిల్లా కోర్టు హాల్‌లో బుధవారం జిల్లా జడ్జి బి ప్రతిమ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం రాంబక్షితో పాటు వారి కుటుంబ సభ్యులను జిల్లా జడ్జి శాలువా, మెమెంటోతో సన్మానించారు. సమావేశంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శరత్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు గౌరు రాజిరెడ్డి, ఆరెల్లి రాములు, జూలూరి శ్రీరాములు, కుమారస్వామి, జిల్లా కోర్టు పరిపాలన అధికారి లక్ష్మీకాంత్ జిల్లా కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

### ఫార్మసి సూపర్‌వైజర్ భారతి సేవలు మరువలేనివి

విద్యానగర్, నవంబర్ 30 : గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్, కరీంనగర్‌లో ఫార్మసి సూపర్‌వైజర్‌గా పని చేస్తూ ఉద్యోగ విరమణ పొందిన రామక భారతి సేవలు మరువలేనివని డీసీహెచ్ఎస్ డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో రామక భారతి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీసీహెచ్ఎస్ హాజరై మాట్లాడారు. ఫార్మసి సూపర్‌వైజర్ భారతిని వైద్యాధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ నవీనా, గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ సాయిని నరేందర్, డాక్టర్ రవి ప్రవీణ్‌రెడ్డి, డాక్టర్ గంగాధర్, ఫార్మసిస్ట్‌లు ఆకుల ప్రభాకర్, తూం రామారావు, సురేశ్, దేవరాజు, రాజమౌళి, ఏడీ షమీమ్, ఏవో శ్రీమన్నారాయణ, బాలగంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

### భూవివాదంలో యువకుడి ఆత్మహత్య

రామడుగు, అక్టోబర్ 30: భూ వివాదంలో ఓ యువకుడు మనస్తాపం చెంది బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఎస్ఐ శేఖర్ వివరాల ప్రకారం.. రామడుగు మండలం వెలిచాలకు చెందిన దైవాల రమేశ్ అలియాస్ రమణ(35) కొత్తపల్లి(హవేలి)కి చెందిన పల్లెర్ల దేవిక వద్ద 2004లో కొత్తపల్లిలో 35గుంటల భూమి కొన్నాడు. ఆ తర్వాత ఆ భూమిని దేవిక కొత్తపల్లికే చెందిన సింగు హరిబాబుకు కూడా విక్రయించింది. ఈ విషయం తెలిసిన రమేశ్ తనకు అమ్మిన భూమిని ఇతరులకు ఎలా అమ్ముతావని దేవికను దాదాపు నెల రోజుల క్రితం ప్రశ్నించాడు. దేవికతోపాటు భూమి కొనుగోలు చేసిన సింగు హరిబాబు, సింగు శ్రీకాంత్, సింగు శ్రీనివాస్ పదిహేను రోజులుగా రమేశ్‌తోపాటు అతడి కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించారు. దీంతో ఆందోళన చెందిన రమేశ్ బుధవారం ఉదయం వెలిచాలలోని అయ్యోరికుంటలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కాగా, తన ఆతహత్యకు దేవిక, హరిబాబు, శ్రీకాంత్, శ్రీనివాస్ కారణమంటూ.. ఎస్ఐ శేఖర్‌కు రమేశ్ రాసిన లేఖ ఆయన ఇంట్లో దొరికింది. రమేశ్ భార్య శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

### బాలికల ఖోఖో కోచ్‌గా దేవిక ఎంపిక

వీణవంక, అక్టోబర్ 30: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పీ.డీ.పోతరవేన దేవిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో కోచ్‌గా ఎంపికైనట్లు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఖోఖో సంఘ ప్రధానకార్యదర్శి వై.మహేందర్‌రావు తెలిపారు. సిరిసిల్ల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో పీడీగా పని చేస్తున్న దేవిక బాలికల ఖోఖో కోచ్‌గా ఎంపికకావడంపై ఆమె తల్లిదండ్రులు పోతరవేన సమ్మయ్య-రాజమ్మ, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

- కేసీఆర్, కేటీఆర్ కటౌట్లకు పాలాభిషేకం

గంగాధర: మధురానగర్‌లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

వకార్పొరేషన్/ గంగాధర/ సైదాపూర్, అక్టోబర్ 30: విద్యుత్ చార్జీల పెంపును అడ్డుకోవడంలో బీఆర్ఎస్ విజయం సాధించడంపై జిల్లాలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకొన్నారు. నగరంలో స్థానిక తెలంగాణ చౌక్‌లో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కటౌట్‌కు బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలపై అడ్డగోలుగా విద్యుత్ చార్జీలు పెంచాలని ప్రభుత్వం చేసిన ప్రయత్నాన్ని సరైన పద్ధతిలో శాస్త్రీయంగా ఈఆర్‌సీ ముందు ఉంచడంలో బీఆర్ఎస్ విజయం సాధించిందన్నారు. ప్రజలపై భారీ విద్యుత్ భారాన్ని మోపకుండా ప్రభుత్వాన్ని నియంత్రించిన తీరు గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగిలి సాగర్, దిండిగాల మహేశ్, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు షౌకత్, బొంకూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రవిశంకర్, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కటౌట్‌కు పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ, విద్యుత్ చార్జీలు పెంపునకు ప్రయత్నం చేసిన ప్రభుత్వం, కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇతర నాయకుల పోరాటంతో వెనక్కు తగ్గిందన్నారు. ఇది బీఆర్ఎస్ పార్టీ విజయమని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, నాయకులు సాగి మహిపాల్‌రావు, కంకణాల విజేందర్‌రెడ్డి, వేముల దామోదర్, మడ్లపెల్లి గంగాధర్, రామిడి సురేందర్, ఎండీ నజీర్, వడ్లూరి ఆదిమల్లు, జోగు లక్ష్మీరాజం, సుంకె అనిల్, లింగాల దుర్గయ్య, సముద్రాల అజయ్, గంగాధర వేణు తదితరులు పాల్గొన్నారు. సైదాపూర్ మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి చేసిన పోరాటం వల్లే ప్రభుత్వం విద్యుత్ చార్జీల పెంపును విరమించుకుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, మాజీ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, వెన్నంపల్లి సింగిల్‌విండో చైర్మన్ బిల్ల వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, నాయకులు ఎల్కపల్లి రవీందర్, బత్తుల లక్ష్మీనారాయణ, వర్నె మోహన్‌రావు, శ్రీనివాస్, కొమురయ్య, శ్రీనివాస్, మహేశ్, తిరుపతి, ఐలయ్య, అనిల్, యాదగిరి, జితేందర్‌రెడ్డి, రాజయ్య, ఆనంద్, రవీందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సైదాపూర్: సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

అల్ఫోర్స్ పాఠశాలలో..

బ్లూబెల్స్ పాఠశాలలో..

### ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు

కమాన్‌చౌరస్తా/కొత్తపల్లి/ చొప్పదండి/ రామడుగు, అక్టోబర్ 30 : జిల్లా కేంద్రంలోని పలు విద్యాసంస్థల్లో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్, పారమిత, అద్వైత, సిద్ధార్థ, బ్లూబెల్స్, కాకతీయ టెక్నో, మానేరు, వింధ్యా వ్యాలీ ఉన్నత పాఠశాలలో వేడుకలు ఆకట్టుకున్నాయి. ఆయా పాఠశాలల్లో ఆవరణ బంతిపూల తోరణాలు, దీపాలతో అందంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దీపావళి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అలాగే చొప్పదండి పట్టణంలోని వీణాధరి ఉన్నత పాఠశాల, సిద్ధార్థ పాఠశాల, రామడుగు మండలం గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ విద్యాలయం, మండల కేంద్రంలోని విన్నర్స్ పాఠశాలలో చిన్నారులు దీపాలను వెలిగించి ముందస్తు దీపావళి వేడుకలు జరుపుకొన్నారు.

పారమిత పాఠశాలలో..

కాకతీయ టెక్నో పాఠశాలలో..

సిద్ధార్థ పాఠశాలలో..

## సొసైటీ బంకును వినియోగించుకోవాలి

పెట్రోల్ బంకును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, కేడీసీసీబీ చైర్మన్

తిమ్మాపూర్, అక్టోబర్ 30: నుస్తులాపూర్ గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంక్‌ను రైతులు, వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. బుధవారం ఉదయం సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్‌రావుతో కలిసి ప్రారంభించారు. కొండూరి రవీందర్‌రావు నాయకత్వంలో సొసైటీలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయని చెప్పారు. కేడీసీసీబీ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు మాట్లాడుతూ.. సొసైటీల ద్వారా ఎన్నో బిజినెస్ లు చేస్తున్నామని, సంఘటితంగా ఉంటేనే సొసైటీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గన్నేరువరం మండలానికి బ్యాంకు ఏర్పాటుకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డి, కేడీసీసీబీ డైరెక్టర్ అల్వాల కోటి, నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, బ్యాంకు మేనేజర్ గౌతమి, సొసైటీ సీఈవో ఆంజనేయులు, సిబ్బంది, నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర సర్వేపై శిక్షణ

కార్పొరేషన్/ జమ్మికుంట/ మానకొండూర్ రూరల్/ హుజూరాబాద్ టౌన్/ సైదాపూర్/ గంగాధర/ రామడుగు/ శంకరపట్నం, అక్టోబర్ 30: 'సమగ్ర సర్వే, గణన'పై జిల్లా వ్యాప్తంగా ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు బుధవారం అవగాహన సదస్సులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రాలు, మున్సిపాల్టీల్లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాలను జిల్లా, ప్రత్యేకాధికారులు పర్యవేక్షించారు. సర్వేలో తప్పులు లేకుండా, పారదర్శకంగా చేయాలని సూచించారు. ఇచ్చిన ఫారాల్లో కుటుంబానికి సంబంధించిన అంశాలను పొందుపరచాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం ఫారాలు పూర్తి చేసి అధికారులు అందించాలని చెప్పారు. అంతకుముందు సర్వే ఫారాలను అధికారులు, సిబ్బందికి పంపిణీ చేశారు. అధికారులు, సిబ్బంది సందేహాలను నివృత్తి చేశారు. మానకొండూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్‌తో పాటు అదనపు కలెక్టర్ (ట్రైనీ) అజయ్ యాదవ్, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి నగర కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ హాజరై, ఎన్యూమరేటర్లు, సూపర్ వైజర్లకు దిశా నిర్దేశం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీవో రమేశ్ బాబు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు పాల్గొన్నారు.

### విద్యుత్ టోల్ ఫ్రీ 1912సేవలు విస్తృతం

ముకరంపుర, అక్టోబర్ 30: ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ వినియోగదారుల సౌకర్యార్థం టోల్ ఫ్రీ 1912 సేవలను విస్తృత పరిచిందని కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ వడ్లకొండ గంగాధర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాన్స్ ఫార్మర్ ఫెయిల్యూర్, సరఫరాలో ఇబ్బందులు, బిల్లుల్లో హెచ్చుతగ్గులు, ఫ్యూజ్ ఆఫ్ కాల్స్, విద్యుత్ మీటర్ల మార్పు , అన్ని రకాల కొత్త సర్వీసుల మంజూరు, పేరు మార్పు, క్యాటగిరి మార్పు, లోడ్ మార్పు తదితర సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ 1912 ద్వారా పొందవచ్చని తెలిపారు. ప్రతి ఫిర్యాదును నమోదు చేస్తారని, సమాచారం సంబంధిత అధికారికి వెళ్తుందని, అదే సమయంలో ఫిర్యాదు దారుకు మెస్సేజ్ రూపంలో సమాచారం అందుతుందన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1912ను అందరికి చేరువ చేసేందుకు ప్రతి ట్రాన్స్ ఫార్మర్ వద్ద రాసి ఉంచినట్లు తెలిపారు. టోల్ ఫ్రీ కి వచ్చిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు ఉన్నత స్థాయి అధికారులు సమీక్షను నిర్వహిస్తూ, సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటారని తెలిపారు.

### కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్‌గా డా. వీ నరేందర్‌రెడ్డి

కొత్తపల్లి, అక్టోబర్ 30 : కరీంనగర్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వీ నరేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం నగరంలోని డా. బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన సమావేశంలో బ్యాడ్మింటన్ క్రీడాకారులు అందరు కలిసి నరేందర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రభాకర్, రాజేందర్, కందుకూరి శంకర్, సంధి రాజిరెడ్డి, శివశంకర్, రాజ్‌కుమార్, నామ రమేశ్ తదితరులు పాల్గొన్నారు. నూతన చైర్మన్‌గా ఎన్నికైన నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, త్వరలో ఉత్తర తెలంగాణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించేందుకు కృషిచేస్తానన్నారు.

### చల్మెడ హాస్పిటల్‌లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన

కరీంనగర్ రూరల్, అక్టోబర్ 30: చల్మెడ ఆనందరావు క్యాన్సర్ హాస్పిటల్‌లో బుధవారం రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. చల్మెడ ఆనందరావు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆసీం అల్లీ, క్యాన్సర్ వైద్యశాల హెచ్‌వోడీ డాక్టర్ ఎజిలారసి రవీంద్రన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రొమ్ము క్యాన్సర్ గుర్తింపు, నివారణ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చల్మెడ ఆనందరావు క్యాన్సర్ వైద్యశాల చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, డైరెక్టర్ డాక్టర్ సూర్యనారాయణరెడ్డి, క్యాన్సర్ ఆపరేషన్ వైద్యులు ప్రశాంత్ కుమార్, రణదీప్ రెడ్డి, రజిత, రూహిసుల్తానా, బాష్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### కిట్స్‌లో ఘనంగా క్యామ్స్ ప్రారంభం

హుజూరాబాద్ రూరల్, అక్టోబర్ 30: సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం క్యామ్స్ (క్యామ్స్ స్టూడెంట్స్ అసోసియేషన్) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గతేడాది యూనివర్సిటీ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. క్యామ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంకేతిక పోటీల్లో ప్రతిభ చూపిన పొందిన విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ శంకర్ మాట్లాడుతూ.. విద్యార్థి పరిపూర్ణ వ్యక్తిత్వానికి స్టూడెంట్స్ అసోసియేషన్ కార్యక్రమాలు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ కిట్స్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ శ్రీకాంత్, కళాశాల డీన్ డాక్టర్ ఎంవీ సతీశ్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల రిజిస్ట్రార్ డాక్టర్ వి.రాజేశ్వరరావు, మెకానికల్ ఇంజినీరింగ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ వెంకటేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు .

### 'జేఎస్ఆర్'లో స్నాతకోత్సవ వేడుకలు

సర్టిఫికెట్లను ప్రదానం చేస్తున్న ప్రిన్సిపాల్ వీరరాజు

జమ్మికుంట, అక్టోబర్30: పట్టణంలోని జీఎస్ఆర్ ప్రైవేట్ ఐటీఐలో ప్రిన్సిపాల్ ముష్క వీరరాజు ఆధ్వర్యంలో బుధవారం స్నాతకోత్సవ, ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐటీఐని పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఉత్తీర్ణత సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. అనంతరం జూనియర్ విద్యార్థులకు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో వరుణ్ మోటార్స్ హెచ్ఆర్ ప్రవీణ్, గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కుమారస్వామి, అధ్యాపకులు సతీశ్, రంజిత్‌కుమార్, అంజిబాబు, సాగర్, మధూకర్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం అందజేత

ఆర్థిక సాయం అందజేస్తున్న లక్ష్మారెడ్డి, అనంతరెడ్డి

గంగాధర, అక్టోబర్ 30 : మండల కేంద్రంలోని వివేకానంద పాఠశాల పూర్వ విద్యార్థి ములుగూరి తిరుపతి గతంలో కరోనాతో మృతి చెందాడు. కొద్ది రోజుల క్రితం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా తిరుపతి కుటుంబ పరిస్థితిని పలువురు పాఠశాల కరస్పాండెంట్ పర్రెం లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గుడి అనంతరెడ్డికి వివరించారు. ఈ క్రమంలో వారు బుధవారం బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. భవిష్యత్తులో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయుడు నర్సింగరావు తదితరులు ఉన్నారు.

### వివాహితపై టీచర్ వేధింపులు..?

- హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ విచారణ

జమ్మికుంట, అక్టోబర్30: జమ్మికుంట పట్టణంలోని ఓ కాలనీకి చెందిన వివాహితపై ప్రభుత్వ టీచర్ (ఇంటి యజమాని) లైంగిక వేధింపులకు పాల్పడ్డాడనే ఆరోపణల నేపథ్యంలో హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీ విచారణ చేసినట్లు తెలిసింది. ఓ కాలనీకి చెందిన దంపతులు ప్రభుత్వ టీచర్ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. అయితే భర్త లేని టైంలో ఆమెను సదరు టీచర్ వేధించాడని, డయల్ 100కు ఫోన్ చేసినా స్పందించలేదని విమర్శలు వెల్లువెత్తాయి. అయితే పలువురు కాలనీవాసులు రంగంలోకి దిగి కాంప్రమైజ్ చేయగా, తాజాగా హుజూరాబాద్ ఏసీపీ విచారణ చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. బాధిత మహిళ కుటుంబ సభ్యులను ఏసీపీ, హుజూరాబాద్ కార్యాలయానికి పిలిపించినట్లు ఆరా తీసినట్లు తెలిసింది. దీనిపై హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్‌జీని వివరణ కోరగా.. జరిగిన ఘటనపై నిజానిజాలు తెలుసుకునేందుకే పిలిపించామని, విచారించింది నిజమేనని చెప్పారు. కాగా, ఆరోపణలెదుర్కొన్న టీచర్, తదితరులు కూడా హుజూరాబాద్‌కు వెళ్లినట్లు సమాచారం.

నమస్తే తెలంగాణ CLASSIFIED

కావలెను

jobs Apply Now!

★కరీంనగర్ ప్రశాంత్‌నగర్ లోని హిమాలయ మినరల్ వాటర్ ప్లాంట్‌లో పనిచేయుటకు డ్రైవర్లు మరియు హెల్పర్లు (M/F) కావలెను. భోజనం+వసతి కల్పించబడును. సంప్ర॥ సెల్: 7981054327, 7093413912
NTK-335404

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

### పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయం

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 30: రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో ప్రతి పట్టభద్రుడు నవంబర్ 6వ తేదీలోగా తమ ఓటు నమోదు చేసుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి సూచించారు. బుధవారం ఆయన నగరంలో పర్యటించారు. పట్టభద్రుల ఎన్నికల్లో తాను పోటీలో నిలుస్తున్నానని, భారీ మెజార్టీతో గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని తెలిపారు. ప్రభుత్వం నుంచి వచ్చే వేతనాన్ని పేద విద్యార్థులు, పట్టభద్రుల అవసరాల కోసం ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పాటునందిస్తానని పేర్కొన్నారు.

### విద్యార్థులకు చేయూత ప్రతి ఒక్కరి బాధ్యత: కలెక్టర్

కమాన్‌చౌరస్తా, అక్టోబర్ 30 : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు చిన్న చేయూతనందిస్తే, వారు అద్భుతాలు సృష్టిస్తారని, అలాంటి వారికి చేయూత అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కలెక్టర్ చాంబర్‌లో బుధవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యంతో జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వ విద్యార్థుల పరిస్థితి, వారి విద్యా అవసరాల గురించి సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆధునికమైన పద్ధతుల ద్వారా పాటల్లో, ఆటల్లో లలిత కళల్లో శిక్షణ ఇస్తే అందులో గొప్పగా రాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వారిని దత్తత తీసుకొని ఆయా రంగాల్లో మంచి తర్ఫీదు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సైన్స్ అధికారి చాడ జైపాల్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాలల బాధ్యులు వీ నరేందర్ రెడ్డి, యాదగిరి శేఖర్ రావు, ఈ ప్రసాదరావు, శ్రీనివాసరావు, సొగాని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

### అక్రమ స్టోన్ క్రషర్ ఏర్పాటుపై గ్రామస్తుల ఆగ్రహం

మూకుమ్మడ